# ఆహ్లాదకర వాతావరణంలో 'నాట్స్' పార్టీ


నటి సంజన

## ఆడిపాడిన సినీతారలు
## జూలైలో ఫ్లోరిడాలో తెలుగు సంబరాలు

అమెరికాలో సమస్యలను ఎదుర్కొంటున్న తెలుగువారికి సహాయపడటం... మాతృభూమి ఋణం తీర్చుకోవడం... తెలుగు భాష, సంస్కృతీ, సంప్రదాయాలను పరిరక్షించుకోవడం... నేపథ్యంగా మూడు నెలల క్రితం ప్రారంభమైంది ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్). జులైలో తాము జరపబోయే తెలుగు సంబరాలను గురించి తెలిపేందుకు తాజ్ దక్కన్ హోటల్‌లో ఓ పార్టీ ఏర్పాటుచేసింది. గిలిగింతలు పెట్టే హాస్యం... తెలుగు భాష గొప్పదనాన్ని తెలిపే పాటలు... తళుకు బెళుకుల తారల నడుమ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ పార్టీ జరిగింది. రాజకీయ నాయకులు ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, సిద్ధయ్యలతో పాటు సినీ, టీవీ రంగాలకు చెందిన తనికెళ్ల భరణి, కాజల్, సంజన, ఆహుతిప్రసాద్, ఏవీఎస్, కిషోర్ దాస్, భవిర రవి తదితర ప్రముఖులు ఈ పార్టీకి హాజరయ్యారు.ఈ సందర్భంగా నాట్స్ అధ్యక్షుడు డాక్టర్ రనకుమార్ మాట్లాడుతూ ' సేవే లక్ష్యంగా ఈ సంఘం స్థాపించాం. అమెరికాలో విద్యనభ్యసించటానికి వచ్చే విద్యార్థులతోపాటు ఉద్యోగం కోసం వచ్చిన వాళ్లకు కూడా సహాయసహకారాలు అందించేందుకు మేం కృషి చేస్తాం. అదే సమయంలో తెలుగు సమాజానికి మేలు చేసే కార్యక్రమాలూ చేస్తాం. అలాగని మేం ఎవరికీ పోటీ కాదు. జులై 2 నుండి 4 వరకూ ఫ్లోరిడాలో తెలుగు సంబరాలు నిర్వహించబోతున్నాం. మేం చేపట్టబోయే సేవాకార్యక్రమాలకు నిధుల సమీకరణలో భాగంగానే ఈ కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ సినీ రంగానికి చెందిన 15 మంది ప్రముఖులతో పాటు టీవీ, ఆధ్యాత్మిక... ఇలా అన్ని రంగాలకు చెందిన ప్రముఖులు ఈ సంబరాల్లో పాల్గొంటారు. రెగ్యులర్ ప్రోగ్రాంలకు భిన్నంగా తెలుగువాళ్లు అమెరికాలో ఎదుర్కొంటున్న సమస్యలు... వాటికి పరిష్కార మార్గాలను అన్వేషించడం కోసం చర్చా వేదికలను తొలిసారి ఏర్పాటుచేస్తున్నాం. దీనివల్ల మరింత మెరుగ్గా మనల్ని మనం అభివృద్ధి పరుచుకోవటానికి దోహదపడుతుందన్నది మా భావన...' అని అన్నారు. ఈ కార్యక్రమంలో కూచిభట్ల ఆనంద్, సంస్థ వ్యవస్థాపక సభ్యులు రవి మాదాల, రవి ఆచంటలతో పాటు రఫీస్ అడుసుమిల్లి, శివ చౌదరి, శ్రీనివాస్ లావు, మురళీ సజ తదితరులు పాల్గొన్నారు.

– సిటీలైఫ్ ప్రతినిధి


తనికెళ్ళ భరణి










# క్యాట్‌వాక్‌తో అలరించిన బ్యూటీషియన్లు



ఖైరతాబాద్, మే 23 (ఆన్‌లైన్): ప్రతిరోజూ ఇతరులను అందంగా తీర్చిదిద్దేందుకు కృషిచేసే బ్యూటీషియన్లు అందంగా అలంకరించుకుని చేసిన క్యాట్‌వాక్ చూపరులనే అబ్బుర పరిచింది. వయ్యారాల నడకలు... డ్యాన్స్, పాటలు, కామెడీ షోతోఅదరగొట్టారు. శనివారం సోమాజీగూడలోని అనూస్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్కూల్ మూడో స్నాతకోత్సవం సందర్భంగా బ్యూటీ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభ చాటుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను సభికుల ముందు ప్రదర్శించి అలరించారు. స్నాతకోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైనా అనూస్ బ్యూటీ సెలూన్, క్లినిక్ డైరెక్టర్ అనురాధ మాట్లాడుతూ, నేటి ఆధునిక యుగంలో యువతీ, యువకులు బ్యూటీ సెలూన్‌లను విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కోర్సులకు ఎంత ప్రాధాన్యత ఉందో... అంతే ప్రాధాన్యత బ్యూటీ కోర్సులకూ ఉందన్నారు. తమ వద్ద 30 కెరీర్ ఒరియంటేషన్ కోర్సులు ఉన్నాయని, జే ఎన్‌టీయు సహకారంతో కాస్మెటాలజీలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సును ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా తమకు 11 బ్రాంచ్‌లు ఉన్నాయని చెప్పారు. కార్యక్రమంలో అనూస్ బ్యూటీ సెలూన్ మరో డైరెక్టర్ అన్నపూర్ణ, అనూస్ ఇంటర్నేషనల్ బ్యూటీ స్రూల్ ప్రిన్సిపల్ నళిని పాల్గొన్నారు. ప్రదర్శనలో పాల్గొని, ప్రతిభ చూపించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# మార్కెట్లోకి శాన్యో డ్యూయల్ కెమెరా

నూతన టెక్నాలజీతో రూపొందించిన ఎలక్ట్రానిక్ వస్తువులను అమితంగా ఇష్టపడే వాళ్లను విభిన్నమైన ఎలక్ట్రానిక్ ఉత్పత్తులతో ఆకట్టుకునే శాన్యో సంస్థ తాజాగా డ్యూయెల్ కెమెరాను మార్కెట్లోకి ప్రవేశపెట్టింది. తాజ్‌కృష్ణా హోటల్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కీజీ ఓషిమా, టకాషి హిరాఓలతో పాటు దొరై రాజు వీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా శాన్యో ఇండియా ప్రెసిడెంట్ కీజీ ఓషిమా మాట్లాడుతూ ' అత్యాధునిక సాంకేతిక టెక్నాలజీతో తయారైన శాన్యో ఉత్పత్తులకు అంతర్జాతీయంగా చక్కటి ఆదరణ ఉంది. ఒకేసారి వీడియో, ఫోటోలు తీయగలిగే డ్యూయల్ కెమెరాలను నేడు విడుదల చేస్తున్నాం. మార్కెట్‌లో ఉన్న వాటి కంటే ఎక్కువ ఫీచర్లు వీటికి ఉన్నాయి. అంతేకాదు... నీటిలో మునిగినా ఏ మాత్రం పాడవకుండా ఉండటం ఈ కెమెరాల విశిష్ట లక్షణం. వీటితోపాటు ఎల్‌సీడీలు, హై రేంజ్ ప్రొజెక్టర్లు, సెక్యూరిటీ సర్‌వైలెన్స్ సిస్టమ్‌లు ఇలా ఎన్నో ఉత్పత్తులను అందిస్తోన్న మేం ఎవెకో ఎలక్ట్రానిక్స్‌ను దేశవ్యాప్త డిస్ట్రిబ్యూటర్‌గా నియమించుకున్నాం' అని అన్నారు.

– సిటీలైఫ్ ప్రతినిధి




పదవీ విరమణ శుభాకాంక్షలు
ఆంధ్రజ్యోతి అందిస్తోంది



25% తగ్గింపు

మీ కుటుంబ సభ్యులలో, మీ బంధు మిత్రులలో, మీ సహోద్యోగులలో ఎవరైనా పదవీ విరమణ చేస్తున్నారా ? అయితే వారికి తీపి గుర్తుగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి పదవీ విరమణ శుభాకాంక్షలు

23558466, సెల్ : 9985411199, 9985921360

కూకట్‌పల్లి : 99859 21356
అమీర్‌పేట్ : 99859 21378
సికింద్రాబాద్ : 99859 21388
తార్నాక : 99854 11464
దిల్‌సుఖ్‌నగర్ : 99859 21362
చిక్కడపల్లి : 99859 21371
చార్మినార్ : 9703618687
అబిడ్స్ : 99859 21367
మెహిదీపట్నం : 99859 21374